అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 150. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.22.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఈ నెల 27న జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలంగాణ ఎన్నికల ముఖ్య అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కేభవన్ నుంచి ఎన్నికల సన్నద్ధతపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద భద్రతా, సౌకర్యాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు, మైక్రో అబ్జర్వర్‌ల నియామకం, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సుల ఓవరాలింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మాజీ సీఎంపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మాజీ సీఎం కేసీఆర్ పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. ఫార్మర్స్ ఫెడరేషన్ కు చెందిన విజయ్ పాల్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల పక్షాన అసెంబ్లీలో పోరాడాలని, అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే సభ్యత్వంపై వేటు వేయాలని విజయ్ పాల్ రెడ్డి కోరారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించాలని, కేసీఆర్ నియోజకవర్గంలో వేరే వాళ్లను పోటీ చేయించాలని అన్నారు. 2023 డిసెంబర్ 16న ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని, ఆయన ఇప్పటి వరకు అసెంబ్లీకి రాకున్నా స్పీకర్ కానీ, ఆయన కార్యాలయం కానీ ఎలాంటి ప్రొసీడింగ్స్ చేపట్టలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అసెంబ్లీలో వినిపించేందుకు ఎమ్మెల్యేల జీతాలు కూడా పెంచారని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలను నిర్వహించలేకపోతే ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగించాలని కోర్టును కోరారు.

## ఆదిలాబాద్ లో మార్చ్ 1 వరకు చికెన్ షాపులు బంద్



ఆదిలాబాద్ టౌన్ .అమృత్ తెలంగాణ: బర్డ్ ఫ్లూ ప్రభావంతో జిల్లాలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూ వైరస్ ఆనవాళ్లు లేకున్నా ఇతర జిల్లాలో వైరస్ వ్యాప్తి కారణంగా చికెన్ తినేందుకు ప్రజలు జంకుతున్నారు. వారం రోజులుగా వ్యాపారం అంతంత మాత్రమే సాగుతుండడంతో చికెన్ విక్రయదారులు ఓ నిర్ణయం తీసుకున్నారు. బర్ట్ ఫ్లూ ఎఫెక్ట్ తగ్గింతే వరకు అమ్మకాలను నిలిపివేయాలని తీర్మాణం చేశారు. శుక్రవారం పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. దుకాణాలు తెరిచిన గిరాకులు లేక ఖాళీగా కూర్చోవాల్సి వస్తుంది. ప్రజల్లో ఉన్న భయం తొలిగే వరకు అమ్మకాలను చేపట్టబోమని పేర్కొన్నారు.

స్వచ్ఛధంగా మూసేస్తున్నాం

ఈ సందర్భంగా పలువురు వ్యాపారులుమాట్లాడుతూ.. జిల్లాలో బర్ట్ ఫ్లూ ఎఫెక్ట్ లేదని, ఎలాంటి భయం లేకుండా చికెన్ తినొచ్చని వ్యాపారులు అంటున్నారు. ఏదైనా వైరస్ ఉంటే మొదట తమపై ప్రభావం చూపుతుందన్నారు. ఇప్పటి వరకు తమకు ఎలాంటి వైరస్ ప్రభావం రాలేదన్నారు. ప్రజల్లో ఉన్న భయం పోయేంత వరకు అమ్మకాలను స్వచ్ఛందంగా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. చికెన్ విక్రయాలను నిలిపివేయాలని అధికార ప్రకటన రాలేదని తెలిపారు. అయితే ఇతర జిల్లాల్లో బర్డ్ ఫ్లూ వార్తల నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన ఉందన్నారు. గిరాకీలు కూడా కావడం లేదన్నారు. వైరస్ ప్రభవం లేదని ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చే వరకు తాము కూడా విక్రయాలను చేయబోమని స్పష్టం చేశారు. వైరస్ పై రాష్ట్ర వ్యాప్తంగా భయందోళన పరిస్థితులు నేలకొన్నయని తెలిపారు. గురువారం నుంచి వారం రోజుల పాటు అంటే మార్చి 1వ తేది వరకు తమ దుకాణాలను మూసి ఉంచుతామన్నారు.

## ఒకే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, డీకే అరుణ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి నేడు నారాయణపేట జిల్లాలో పర్యటించారు. అప్పక్ పల్లిలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. ఒకే వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ ఎంపీ డీకే అరుణ కనిపించారు. రేవంత్ రెడ్డిపై డీకే అరుణ పలు సందర్భాల్లో విమర్శలు చేస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఇద్దరూ ఒకే వేదికను పంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కొత్త ప్రసార సేవల చట్టానికి సిఫార్సులు




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కొత్త ప్రసార సేవల చట్టం కోసం పలు సిఫార్సులను ప్రతిపాదిస్తూ టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023 ప్రకారం ప్రసార సేవలను అందించడం కోసం సర్వీస్ ఆథరైజేషన్ల కోసం దీన్ని ప్రతిపాదించింది. ఐపిటివి సర్వీసులను అందించడానికి ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌లకు కనీస నికర విలువ రూ.100 కోట్లను తొలగించాలని ఇందులో ప్రతిపాదించింది. రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్‌కి సంబంధించిన నిబంధనలు, షరతులు, డిజిటల్ టెక్నాలజీని స్వీకరించడానికి వీలుగా పలు సిపార్సులు చేసింది. టెరెస్ట్రియల్ రేడియో సర్వీస్ కోసం ఫ్రీక్వెన్సీ అసైన్‌మెంట్ కోసం స్పెక్ట్రమ్ వేలం విడిగా జరుగుతుందని ట్రారు పేర్కొంది. ఇప్పటికే ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టాన్ని రద్దు చేసి టెలికమ్యూనికేషన్స్ చట్టం (2023)ను నోటిఫై చేసినట్లు గుర్తు చేసింది. టెలికమ్యూనికేషన్స్ చట్టంలోని సెక్షన్ 3 (1)(ఎ) ప్రకారం ప్రసార సేవా అధికారాలు మంజూరు చేయాలని సిఫార్సులలో ప్రతిపాదించింది. ప్రసార సేవల విషయంలో మైగ్రేషన్ కోసం ప్రాసెసింగ్ రుసుము లేదా ప్రవేశ రుసుము అవసరం లేదని పేర్కొంది. సర్వీస్ ప్రొవైడర్ల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, సర్వీస్ ఆథరైజేషన్స్ (జాతీయ భద్రతకు సంబంధించిన కారణాలు మినహా) నిబంధనలు, షరతులకు, సవరణలకు సిఫార్సులు అవసరమని సూచించింది.

## ఎల్లమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వికారాబాద్ జిల్లా పోలేపల్లిలో రేణుకఎల్లమ్మతల్లినిసీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలసందర్భంగా ఆలయానికి చేరుకుని పట్టువస్త్రాలు సమర్పించారు.అనంతరం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు సీఎంకి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. సీఎం వెంట మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లికృష్ణారావు,ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఉన్నారు.

## కెఆర్ఎంబి సమావేశం 24కు వాయిదా




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) అత్యవసరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఈ నెల 24కు వాయిదా పడింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నీటి వాటాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించాలని కెఆర్ఎంబి నిర్ణయించి ఈ మేరకు సమాచారం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల ముఖ్య కార్యదర్శితో కృష్ణా బోర్డు చైర్మన్ అతుల్‌జైన్ శుక్రవారం మధ్యాహ్నం సమావేశం కావాల్సి ఉంది. అయితే, తనకు ముందుగానే నిర్ణయించిన ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందున ఈ సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని, దీన్ని సోమవారానికి వాయిదా వేయాలని కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజ్ఞప్తి చేశారు. దీంతో, శుక్రవారం జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని కెఆర్ఎంబి చైర్మన్ వాయిదా వేశారు. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు హైదరాబాద్‌లోని జలసౌధలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు సమాచారం పంపించింది.


తెలంగాణ అభ్యంతరం

కెఆర్ఎంబి సమావేశం వాయిదాపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. సాగర్ నుంచి అదనంగా ఒక్క చుక్క నీటినీ తరలించకుండా ఎపిని అడ్డుకోవాలని తెలంగాణ ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా బోర్డుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సమావేశానికి హాజరైన ఆయన ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపుపై నిరసన వ్యక్తం చేశారు. రానున్న జులై వరకు తాగు, సాగు నీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ నుంచి 116 టిఎంసిలు విడుదల చేయాలని కోరుతూ కెఆర్ఎంబి చైర్మన్‌ను రాహుల్ బొజ్జా లేఖ అందజేశారు.

## హైదరాబాద్‌లో ‘గ్రేప్ ఫెస్టివల్’





హైదరాబాద్: అమృత్ తెలంగాణ:రాజేంద్రనగర్ ద్రాక్ష పరిశోధన క్షేత్రంలో గ్రేప్ ఫెస్టివల్ కొనసాగుతోంది. సీజన్ ఆరంభం కాకముందే వచ్చేసిన వేసవి ఎండలు సైతం లెక్క చేయకుండా సందర్శకులు ఈ ద్రాక్ష మేళాకు తరలి వస్తున్నారు. జంట నగరాల నలుమూలల నుంచి ద్రాక్ష ప్రేమికులైన చిన్నారులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి క్షేత్రం అంతా కలియ తిరుగుతూ పండ్ల రుచులు ఆస్వాదిస్తున్నారు. ఈనెల 19న ప్రారంభమైన ఫెస్టివల్ పది రోజుల పాటు కొనసాగనుంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా ద్రాక్ష పంట మార్కెటింగ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరంలో ఎక్కడ చూసినా కేవలం రెండు మూడు రకాల ద్రాక్ష పండ్లు మాత్రమే లభిస్తున్నాయి. ఈ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసి సాగు చేసిన వివిధ రకాల పండ్లు లభ్యమవుతున్నాయి. దాదాపు 65 రకాల ద్రాక్ష అందుబాటులో ఉండటంతో.. అవి స్వయంగా తెంపుకొని కొనుగోలు చేస్తూ సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారాంతపు సెలవుల్లో పెద్ద ఎత్తున నగరవాసులు ఈ గ్రేప్ ఫెస్టివల్ సందర్శించి సందడి చేస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.




తేది.23-2-2025- ఆదివారం రోజున యపల్గూడ శ్రీరమాలయ విగ్రహప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంకలదు కావున ఈ యొక్క కార్యక్రమానికి విచేసి శ్రీరామునికృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి జై శ్రీరామ్

## ఆసుపత్రి నుండి సోనియా గాంధీ డిశ్చార్జ్



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రి నుంచి శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారు. గురువారం ఆమె అస్వస్థతకు గురవ్వడంతో నిన్న ఉదయం ఢిల్లీలోని గంగా రామ్ ఆసుపత్రిలో చేరారు. సోనియా గాంధీ పొత్తి కడుపు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని డాక్టర్లు వెల్లడించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈరోజు మధ్యాహ్నం డిశ్చార్జ్ చేశారు.

## కేసీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన సీఎం రేవంత్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కొడితే మామూలుగా కాదు గట్టిగా కొడతా’ అంటూ ఇటీవల మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఘాటుగా స్పందించారు. ‘ఆయన కొడితే గట్టిగా కొడతాడంట. ఏం కొడతాడు ఆయన? ఓ ఫుల్లో హాఫో గట్టిగా కొట్టగలడు. కేసీఆర్.. నువ్వు గట్టిగా కొట్టాలంటే డ్రగ్స్ పార్టీలు నిర్వహించే నీ కొడుకును, లిక్కర్ స్కామ్ చేసిన నీ కూతురిని, కాళేశ్వరం డబ్బులు దోచుకున్న నీ అల్లుడిని కొట్టు. మమ్మల్ని కొడతానంటే మా కార్యకర్తలు ఊరుకోరు అని హెచ్చరించారు.

## ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పాలమూరుకు ఒక్క ఎకరానికి నీళ్లివ్వని సీఎం రేవంత్ రెడ్డిది ఉత్తవాగుడే అని మాజీ మంత్రి , బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ పాలనపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. చర్చకు ఎక్కడికైనా రావడానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు పాలమూరులో నీళ్లు అందించినట్టు తెలిపారు. అదే విధంగా తాము తుమ్మిళ్ల ఎత్తిపోతల పూర్తి చేసి రాజోలి బండ పూర్తి ఆయకట్టుకు నీళ్లందించామని, మిషన్ కాకతీయతో చెరువులను బాగు చేసి మరో రెండు లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని చెప్పారు.పాలమూరును ఎడారిగా మార్చిన పాపం మాత్రం టీడీపీ, కాంగ్రెస్ పార్టీలదేనని విమర్శించారు. ఆ రెండు పార్టీలతో అంటకాగి పాలమూరుకు ద్రోహం చేసిన చరిత్ర సీఎం రేవంత్ రెడ్డిదేనని చెప్పారు. చంద్రబాబుకు పాదసేవ చేస్తూ పాలమూరు ప్రయోజనాలను కాలరాశారని తెలిపారు. నదీ జలాల్లో కాంగ్రెస్ చేస్తున్న ద్రోహానికి వ్యతిరేకంగా గతంలో అసెంబ్లీని 40 రోజులు స్తంభింపజేశామని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో తాము 90 శాతం పనులు పూర్తి చేశామనీ, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా ప్రాజెక్టు పనులను నిలిపేశారని విమర్శించారు.

# ఎస్సీ ఉప కులాల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తున్న మంద కృష్ణ మాదిగ.

## పిల్లి సుధాకర్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు.



మాలమనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతున్న దృశ్యం



సమావేశంకి హాజరైన మాలమానాడు నిర్మల్ జిల్లా నాయకులు

నిర్మల్ ఫిబ్రవరి 21 ( అమృత్ తెలంగాణ ) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాల మహానాడు సమావేశం నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోల సంఘ భవనంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంతం గణేష్ అధ్యక్షతన నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తిగా మాదిగల పక్షంగా జరుగుతుందని అన్నారు. ఆగస్టు 1 న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును అనుసరించకుండా అశాస్త్రీయమైన 2011 జనాభా లెక్కలతో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేశారని అన్నారు. మంద కృష్ణ మాదిగ చేతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావుగ మారి మాలల్ని అనచి వేస్తున్నాడని అన్నారు. వాస్తవానికి ఎస్సీల జనాభా 20% శాతం ఉందని దానికి అనుగుణంగా రిజర్వేషన్లను 20% శాతానికి పెంచిన తరువాత వర్గీకరణ ప్రయత్నాలు చేయాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ ఎస్సీ ఉప కులాల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదనీ అన్నారు. మార్చి నెలలో ఎస్సీ వర్గీకరణకు చట్టం తెస్తాం అన్న ముఖ్యమంత్రి విధానాన్ని మాలలు ఎండగట్టాలని ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జై భీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ పరిగిరి కనకరాజు, దాసరి రాజన్న, గ జెల్లి లక్ష్మణ్, బెంజిమేన్, బొడ్డు లక్ష్మణ్, కుంటోల్ల వెంకటస్వామి , హీరోల పురుషోత్తం, కొం తం మురళీధర్, అనిల్, బేర తిరుమలేష్, ఉదయ్, దాసరి రాజన్న, బండ రవి, గేరుగంటి రవీందర్, వేముల ప్రేమ్సాగర్, సత్తయ్య, బింగి సదానందం, సేపూరి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉపాధ్యాయుల భద్రతకు పెద్దపీట

## కరీంనగర్,ఆదిలాబాద్ నిజామాబాద్,మెదక్ బిజెపి పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి....



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



సమావేశానికి హాజరైన బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా తానూర్, ఫిబ్రవరి21అమృత్ తెలంగాణ తానూర్ మరియు ముధోల్ మండల కేంద్రలలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామరావు పాటిల్ మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి,కి మల్క కొమరయ్య కు తేది :-27-2-2025 రోజున జరిగే ఎన్నికలలో వారి మొదటి ప్రాధాన్యత ఓటు అంజిరెడ్డి,కి, మల్క కొమరయ్య కు వేసి వారిని భారీమెజార్టీతో గెలిపించగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్, పాల్గొనడం జరిగింది అలాగే జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లీ గంగాధర్, అసెంబ్లీ కన్వీనర్ తడేవార్ సాయినాథ్, అసెంబ్లీ పట్టభద్రుల ఇంచార్జీ హరినాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, అసెంబ్లీ కో కన్వీనర్ సుమన్, సీనియర్ నాయకులు నర్సగౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ భూమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నూ నివారించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులు నడుము బిగించాలి





అమృత్ తెలంగాణ: దేశంలో సభ్య సమావేశం తలవంచుకునేలా భారతదేశంలోని చాలా రాష్ట్రాలలో రాజధానిలలో మానవ అక్రమ రవాణా విపరీతంగా జరుగుతుందని వాటిని అడ్డుకట్ట నివారించడంలో మహిళలు ఎన్నడము బిగించాలని బోత్ ఐకెపి ఎపిఎం మాధవ్ మహిళలకు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు సంఘం లీడర్లకు పుస్తక నిర్వహణ బ్యాంకు లావాదేవీలు ఆర్థిక అక్షరాస్యతపై నాబార్డ్ వారి సౌజన్యంతో శుక్రవారం బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ. మానవ అక్రమ రవణలో కూలీలు శ్రామికులు పేదలు నిరుపేదలు కుటుంబాలకు బాల బాలికలు మహిళలు అక్రమ రవాణాకు ఎక్కువగా గురి అవుతున్నారని అన్నారు. వారి యొక్క ఆర్థిక స్థితిగతులను పేదరికం ఆసరాగా తీసుకుని వారికి డబ్బులు ఎర చూపి పట్టణాలలో మీకు మంచి ఉద్యోగాలు మంచి ఆదాయం వచ్చి జీతాలలో పెడతామని మోసంతో మాయమాటలతో నమ్మబలికి పెద్ద పెద్ద పట్టణాలలో రాష్ట్ర రాజధానిలలో వేశ్య గ్రహాలకు అమ్ముతున్నారని కాబట్టి ముందు జాగ్రత్తగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని మహిళల్ని కోరారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మానవ అక్రమ రవాణా పైన మొబైల్ ఫోన్లలో మన పిల్లలు ప్రతిరోజు ఎవరితో మాట్లాడుతున్నారు ఏం చేస్తున్నారని గమనించవలసిన గురుతెర బాధ్యత తల్లిదండ్రుపై ఉందని గుర్తు చేశారు. చాలామంది సైబర్ నేరాలతో అమాయకులైనటువంటి మహిళలను చిన్నపిల్లలను అపహరించి అపహరించి అపహరించి కొన్ని దుష్టశక్తుల భూకలకు పిల్లలను విక్రయిస్తున్నారని అన్నారు. అటువంటివారి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా మానవ అక్రమ మానవ అక్రమ రవాణా నిరోధించడానికి మహిళలు కంకణ బద్ధులై కావాలని ప్రతి సంఘం సమావేశం గ్రామ సంఘం సమావేశం మండల సమాఖ్య జిల్లా సమైక్య సమావేశాలలో మానవ అక్రమ రవాణా రవాణా అంశాల పైన అంశాల పైన ఎజెండా పెట్టుకొని చర్చించాలని అన్నారు. ప్రతి సమావేశంలో మహిళలు అక్రమ రవాణా నిరోధించడం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ మేనేజర్ సాయినాథ్ సీసీ గంగాధర్ వివోఏలు అలీ భాష మధుసూదన్ గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వయం సహాయక సంఘాల లీడర్లు సంఘం సభ్యులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు రాసి మెట్ల గ్రామ పెద్దలు పరమార్చడం జరిగింది



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ పెంబి మండలం రయదారిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. చాలా నివాసాలు ఇంట్లో భాస్తువులు పూర్తిగా దగ్ధమై తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబాలను రాసి మెట్ల గ్రామ ప్రజలు ప్రతి ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించి వారికి తోచిన విధంగా 1 ఒక కుటుంబానికి 10000 చొప్పున రెండు కుటుంబాలకు 20వేల నగదు మరియు నిత్యవసర సరుకులు గ్రామ పెద్దలు ఇవ్వడం జరిగింది.

# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే చూస్తున్నారు

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ



అమృత్ తెలంగాణ: నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బోథ్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బోత్ మండల కేంద్రం యందు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బోథ్ కు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలోపే 55 వేలకు పైన ఉద్యోగాలు ప్రజా ప్రభుత్వం కల్పించిందని, అదేవిధంగా గ్రూప్ వన్ టు నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్ లీకేజీలు లేకుండా పరీక్షలు పూర్తి చేశామని 11వేల పోస్టులతో డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల్ని నియమించామని , జాబ్ క్యాలెండర్ ప్రకారవే టెట్ ఎగ్జామినేషన్ నిర్వహించామని ఎమ్మెల్సీ కోడ్ పూర్తికాగానే మరో డీఎస్సీ ఎగ్జామ్ నిర్వహిస్తామని , అదేవిధంగా ఎస్ జి టి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించామని ఇలాంటివి ఎన్నో గొప్ప పనులు చూసి పట్టభద్రులందరూ కాంగ్రెస్కే మొగ్గు చూపుతున్నారని , బిజెపి పార్టీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందని, బి ఆర్ ఎస్ , బిజెపి రెండు చీకటి ఒప్పందం చేసుకొని పట్టభద్రుల ఎన్నికల్లో brs పోటీ చేయకుండా పక్కకు తప్పుకోవడం బిజెపితో రహస్య ఒప్పందం అని దీన్ని పట్టభద్రులు గమనించి లిరానున్న ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీలి మెజారిటీతో ఆయనను గెలిపించాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాల చారి , మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ మాజీ శాసనసభ్యులు రాథోడ్ బాబురావు , టిపిసిసి జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్ , ఏ డి సి సి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, బాబన్న, మాజీ ఎంపీపీ కళ్యాణ రాజేశ్వర్ , మాజీ ఏఎంసీ చైర్మన్లు నారాయణ సింగ్, ఆడే షీలా , రాజు యాదవ్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పోత రెడ్డి , మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, కరుణాకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శుక్రవారం తాంసి మండలం హస్నాపూర్ రైతువేదిక లో రెడ్ గ్రామ్ దిగుబడి పై రైతులతో సమావేశం : జిల్లా పాలనాధికారి రాజర్షి షా.





శుక్రవారం తాంసి మండలం హస్నాపూర్ రైతువేదిక లో రెడ్ గ్రామ్ దిగుబడి పై రైతులతో సమావేశం నిర్వహించి రెడ్ గ్రామ్ పై రైతుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



అదిలాబాద్ మండలం పొచ్చెర గ్రామం శివారు లో శు క్రవారం బెంగాలీ గ్రామ్ కేంద్రాన్ని సందర్శించి తూకం వివరాలను పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శుక్రవారం తాంసి మండలం హస్నాపూర్ రైతువేదిక లో రెడ్ గ్రామ్ దిగుబడి పై రైతులతో సమావేశం నిర్వహించి రెడ్ గ్రామ్ పై రైతుల వివరాలను అడిగి తెలుసుకొని, తాంసి మండలం హస్నాపూర్ తలమడుగు మండలం కోదాడ గ్రామాలలో రెడ్ గ్రామ్ గోదాం లను పరిశీలించిన అనంతరం ఆదిలాబాద్ మండలం పొచ్చెర గ్రామం లో రైతులతో సమావేశం నిర్వహించి పొచ్చెర గ్రామం శివారు లో బెంగాలీ గ్రామ్ కేంద్రాన్ని సందర్శించి తూకం ను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. తాంసి మండలం హస్నాపూర్, తలమడుగు మండలం కోదాడ గ్రామాలలో రైతు వేదికలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .

వ్యవసాయం అధికారులు సైంటిస్టులు, తదితరుల ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులతో సమావేశ ఉద్దేశం రైతులు వేసిన కంది పంట పై ఎంత దిగుబడి రావడం జరిగింది , తదితర అంశాల పై వివిధ రైతులు చిన్న మధ్య తరగతి పెద్ద రైతులతో వారి అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందన్నారు. వారికి రెడ్ గ్రామ్ సంబంధించిన ఎంత దిగుబడి వచ్చింది వారి అభిప్రాయ ప్రకారం వారు చాలావరకు ఆరు నుండి ఎనిమిది క్వింటాల్ వరకు ఎకరంకు దిగుబడి వచ్చింది అని చెప్పడం జరిగింది ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి సరైన దిగుబడి వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జొన్న కూడా అన్ని భూములలో వేయడం జరిగింది జొన్న కు కూడా మంచి దిగుబడి వస్తుంది అది కూడా ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లి రైతులకు లబ్ది చేకూరేలా మీ అందరి అభిప్రాయం తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం అన్నారు. అనంతరం రైతుల ఇళ్ళల్లో, గోదాం, చెన్లలో నిల్వ ఉన్న కంది పంటను, శనగ పంటను పరిశీలించారు. వ్యవసాయ అధికారి శ్రీధర్, సైంటిస్ట్, ఎంపిడిఓ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఎంఎల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయంగా పనిచేయాలి..

అమృత్ తెలంగాణ: సారంగాపూర్ రాబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర విత్తానాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు లు పులుపు నిచ్చారు. మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేకపోయిందని,కాంగ్రెస్ గెలుపును అడ్డుకోడానికి లోపాయి కారీగా బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని,పట్టభద్రులు వివేకంతో ఆలోచించి రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.సమయం ఎక్కువగా లేదు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం సాధించేంతవరకు అహోరాత్రులు కష్టపడాలని,అందుకు తామందరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చేదోడు వాదోడుగా ఉండడానికి ఇక్కడకు వచ్చామని అన్నారు.అనంతరం ఎన్నికల ప్రచార సామాగ్రినీ అందజేశారు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అదిలాబాద్ జిల్లా పెన్ గంగా గెస్ట్ హౌస్ చేరుకున్న సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా పూల మొక్క అందించి స్వాగతం పలికిన దృశ్యం

# రంజాన్ పండుగ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా పాలనాధికారి రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మార్చి 2 వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు లో సమావేశం నిర్వహించారు.ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్(Ramzan) నెల మార్చి 2 నుంచి ప్రారంభం కానున్న రంజాన్ నెలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద నీటి వసతి, వీధి దీపాలు, నిరంతర కరెంటు సౌకర్యం., తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్ధనలు దృష్టిలో ఉంచుకొని వారికి ఉద్యోగ సమయాల్లో వెసులుబాటు కల్పించిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులు మార్చి 2 నుంచి 31 వ తారీఖు వరకు సాయంత్రం 4 గంటలకే కార్యాలయ విధులు నిర్వహించుకొని ఇళ్లకు వెళ్లవచ్చని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సాయంత్రం నమాజ్, రోజాను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యంగా శానిటేషన్ చేయించాలని,

సీసీ కెమెరాలు ఏర్పాటు, మైనార్టీ స్కూల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాట్లు, పవర్ ప్రాబ్లం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, rdo వినోద్ కుమార్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ తదితరులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు.

పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు తరలించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులను, మెటీరియల్ ను పీ.ఓ, ఏ.పీ.ఓలు తమ వెంట కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు చేర్చాల్సి ఉంటుందని, వారితో పాటు సూక్ష్మ పరిశీలకులు కూడా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ ముగిసిన మీదట సాధ్యమైనంత త్వరగా బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్పీ జీవన్ రెడ్డి, rdo వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారిచే జారీ చేయనైనది.

# వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





జిల్లా అధికారులతో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నీటి లభ్యత తగ్గడం, నీటి మట్టాలు పడిపోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న జలాశయాలు, బోర్లు, చెరువుల స్థితిని సమీక్షించాలని, తాగునీటి మూలాలను పరిశుభ్రంగా ఉంచి, తాగునీటి కొరత ఎదురవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాల ఆదేశించారు. నీటి పొదుపు, సరైన వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు పంటలకు నీటి కొరత రాకుండా రైతులతో సమీక్షించి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అధిక ఉష్ణోగ్రతల వలన చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక కేంద్రంలో అవసరమైన మందులను ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలంలో అటవీ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీ, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలోని ఆయా వార్డులలో త్రాగునీటి కొరతను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. బోరు బావులకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని సూచించారు. అలాగే 2BHK ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన నీటిని నిరంతరం సరఫరా చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు త్రాగునీటి సమస్యలు రాకుండా ఆయా ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటుచేయాలని, వాటికి వేసవిలో వచ్చే జబ్బుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫైర్, పోలీస్ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిసిహెచ్ఓ సురేష్, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు, ఎంపీడివో లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ పై ఇద్దరి దుండగుల దాడి...పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కేసు నమోదు చేసిన ఎస్ఐ సాయికిరణ్, ఆర్మీ జవాన్ పై దాడిని ఖండిస్తున్న మండల ప్రజలు.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి గొల్లమడ ఫిబ్రవరి 21 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ పై రాత్రి సమయంలో ఇద్దరు దుండగుల దాడి ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం ఆర్మీ జవాన్ మస్కిరి భోజరాజు ను తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గొల్లమడ గ్రామంలో రాత్రి సమయంలో అతని ఇంటికి వెళ్లి కర్రలతో దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నిర్మల్ ఏరియా హాస్పిటల్ కు తరలించడంతో అక్కడ మెరుగైన వైద్యం పొందుతున్నారు ఆర్మీ జవాన్ అన్న లక్ష్మణ్, పోలీస్ స్టేషన్ యందు దరఖాస్తు ఇవ్వగా నర్సాపూర్ జి ఎస్ఐ సాయి కిరణ్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు.





ప్రమాదానికి గురైన ఇండ్లను పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్



అగ్నిప్రమాదంలో భాగంగా బాధితులను నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ : శుక్రవారం పెంబి మండలం రాయదారి గ్రామంలో నిన్న(గురువారం) జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులను అధికారులతో కలిసి ఆమె పరామర్శించారు. బాధితులతో ప్రమాదానికి గురైన ఇండ్ల ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో కలెక్టర్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో 8 ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద రేపటిలోగా బాధితుల ఖాతాల్లోకి లక్ష రూపాయలు జమ చేస్తామని తెలిపారు. వారికి నిత్యవసర సరుకులు, బట్టలను కలెక్టర్ అందజేశారు. బాధితులు యధాస్థితికి చేరుకునే వరకు వారికి భోజనం అందించాలని, రాత్రి బస చేసేందుకు ఏర్పాట్లను చేయాలన్నారు. బాధితులు నూతన ఇండ్ల కోసం అధికారులకు తమ వివరాలను అందజేయాలన్నారు. నూతన ఇండ్ల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాద శకలాలను వీలైనంత త్వరగా తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాద బాధితులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, జిల్లా యంత్రాంగం వారికి అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అగ్ని ప్రమాద బాధితులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి నరసింహ రెడ్డి, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమాకాంత్, అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




పరిశీలిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం మామడ మండలం రాసిమెట్ల ప్రభుత్వ ఐటిడిఏ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, సరుకుల గదులను పరిశీలించి ప్రతి రోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశు ధ్యాన్ని నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాలకు హాజరవుతూ వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్టాకు, అటెండెన్స్, తదితర రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలను నిర్వహిస్తూ వారి సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల ప్రత్యేక తరగతులకు నిర్వహించి, పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

# రాష్ట్ర శాసనమండలి ఎమ్మెల్సి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సిఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : శుక్రవారం ఎమ్మెల్సి ఎన్నికల నిర్వహణ పై సిఈఓ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించి, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సిఈఓ సూచించారు. అలాగే, ఎన్నికల సిబ్బందికి శిక్షణ అందించాలని, బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అనువైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని నిర్మల్, బైంసా డివిజన్ లలోని మండల కేంద్రాలలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 21 లొకేషన్ లలోని పోలింగ్ కేంద్రాలను 8 రూట్లలో విభజించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, ర్యాంప్, వీల్ చైర్, త్రాగునీరు, మెడికల్ సిబ్బంది ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఓటరు స్లిప్ల లను పంపిణీ చేస్తున్నామని, ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణలు అందించామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, జడ్పి సీఈఓ గోవింద్, డిపిఓ శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లో మహిళ ప్రసవం.. తల్లీబిడ్డా క్షేమం

జన్నారం : అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలోని సోనాపూర్ తండాకు చెందిన బానోత్ కృష్ణవేణి 108 అంబులెన్స్లో పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని పైలట్ మునిందర్ గౌడ్ తెలిపారు. కృష్ణవేణికి నొప్పులు రావడంతో కుటుంబీకులు అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. కాగా ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా.. నొప్పులు రావడంతో అంబులెన్సులోనే బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. అనంతరం వారిని ఆస్పత్రికి తరలించారు. తల్లి బిడ్డలకు క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.

# పరీక్షల సమయంలో ఎలా చదవాలి. డాక్టర్. ఆర్. శ్రీనివాస్

## ప్రభుత్వ వైద్యాధికారి మరియు సైకాలజిస్ట్ , ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ సూచనలు



అమృత్ తెలంగాణ: బెల్లంకొండ పరీక్షలు వస్తున్నాయి అంటేనే టెన్షన్, అటు విద్యార్థులలోను ఇటు తల్లిదండ్రులలోను.మరీ ముఖ్యంగా బోర్డ్ పరీక్షలైతే ఇక చెప్పక్కరలేదు. టెన్షన్ తగ్గి బాగా చదువుకోవడానికి కొన్ని చిట్కాలు ఇక్కడ తెలియజేస్తున్నాను. విద్యార్థులు ఇక్కడ చెప్పినట్లు చేయడానికి ప్రయత్నం చేయండి. ఇక్కడ నేను ఆరు విషయాలు చెబుతున్నాను. లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి– ప్రణాళిక ప్రకారం చదవాలి సమయపాలన అర్థం చేసుకుని చదవాలి తిండి మరియు నిద్ర కూడా ముఖ్యం లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి పరీక్షలకు చదవడానికి ముందే గోల్ లక్ష్యం సెట్ చేసుకోవడం వల్ల చదవాలని అనిపిస్తుంది. నేను ఈ సబ్జెట్లో ఇన్ని మార్క్స్ తెచ్చుకోవాలి అని ముందే అనుకొని చదవాలి. చదవాలని పట్టుదల పెరుగుతుంది. గోల్ పెట్టుకొని వదిలేయకుండా ఎప్పటికప్పుడు దాన్ని గుర్తుచేసుకుంటూ ఉండాలి. అలా గుర్తు ఉండటానికి ఒక కాగితం పైన గోల్ ని రాసి మీకు కనిపించేట్టు దగ్గరగా ఉంచుకోవాలి.మరచిపోయే అవకాశం ఉండదు. ప్రణాళిక ప్రకారం చదవాలి కొంతమంది స్కూలు కాలేజ స్టార్ట్ మొదటినుండి బాగా చదువుతారు. కొంతమంది మొదటినుండి చదువుని నిర్లక్ష్యం చేస్తారు.తీరా పరీక్షలు మొదలయ్యే సమయానికి గాబరా పడతారు. అలా కాకుండా మొదటినుండి కూడా ఏ రోజుకారోజు చదవడం వల్ల పరీక్షల సమయంలో టెన్షన్.ప్లాన్ ప్రకారం చదవాలి కదా అని ఒక రోజులో మొత్తం చదవడానికి ప్రయత్నం చేయకూడదు.ఏ రోజు ఏ సబ్జెట్ చదవాలి, ఏ పాఠాలు చదవాలి అని అనుకుని చదవాలి.ఏ రోజులో ఏమి పూర్తిచేయాలి అనేది కూడా ప్లాన్ చేసుకోవాలి. ఆ రోజులో ఏమి పూర్తిచేసాను అని గుర్తుపెట్టుకోవడానికి పూర్తి చేసిన వాటిని ఒక దగ్గర రాసిపెట్టుకోవాలి.అలా రాసి పెట్టుకోవడం వల్ల చివరికి గాబరా కన్ఫ్యూజన్ ఉండదు. సమయపాలన కొంత మంది విద్యార్థులు ప్లాన్ ప్రకారం బాగానే చదువుతారు. అయితే ఏది ఎప్పుడు చదివారో సరిగ్గా గుర్తు ఉండదు.దానికర్థం వాళ్ళు సరిగ్గ టైం టేబుల్ వేసుకోలేదని.అయితే చదువుకునే గంటలో ఏ సబ్జెక్ట్ అలాగే ఆ సుబ్జెక్ట్ లో ఎన్ని ప్రశ్నలు పూర్తిచేయాలి అని అనుకుని చదవడం వల్ల సమయం వృథా అవ్వదు.రాత్రంతా మేల్కొని చదవడంకన్నా సమయపాలన మేలు కదా రాత్రి ఎంతవరకు చదవాలి అనేది ఎవరెవరి వ్యక్తిగతం. ఎందుకంటే కొంతమంది రాత్రి చదివితే బాగా చదువుతాను అంటారు,కొంతమందికైతే పొద్దున నాలుగున్నర గంటలకి 4:30 కి చదివే అలవాటు ఉంటుంది. బ్రహ్మీ ముహూర్తం నిద్ర లేసి కండ్లు చల్లటి నీటితో కడుక్కుని చదవడం వల్ల బాగా గుర్తుంటుందిఎవరెవరి .అనుకూలం అది.కానీ సమయపాలన ముఖ్యం. ఒక గంటలో ఒక సబ్జెక్ట్ చదవాలని అనుకున్నారు.అయితే ఆ గంటలో ఎన్ని పెద్ద ప్రశ్నలు ఎన్ని చిన్న ప్రశ్నలు చదవాలో అనుకుని పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి.ఒక పెద్ద ప్రశ్న పది నిముషాల్లో పూర్తి చేయాలి అని టార్గెట్ పెట్టుకుని కూడా పూర్తిచేయొచ్చు.ఇలా ఒక్కొక్క ప్రశ్నకు టైం ఫిక్స్ చేసుకుని చదవడం వల్ల గాబరా లేకుండా ఉంటుంది. చదివేది అర్థం చేసుకుని చదవాలి పుస్తకాలు ముందేసుకుని ఊరికే కంఠాపాఠం చేసేదానికన్నా చదివేది అర్థంచేసుకుని చదవడం వల్ల బాగా గుర్తు ఉంటుంది.చదివేటప్పుడు చదువుతున్న కాన్సెప్ట్ ఒక బొమ్మలాగా మనసులో వేసుకోవాలి.ఏ పాయింట్ తర్వాత ఏది వస్తుంది అనేది బాగా గుర్తు ఉంటుంది. మూడు ఆరులు పద్ధతి పాటించవలెను, ఒకటి రీడ్ చదువుట, రెండవది రీకలెక్టింగ్ తిరిగి మననం చేసుకుంటా, మూడవది తిరిగి వ్రాయుట చేయవలెను చదివేటప్పుడు జవాబుల్లో ముఖ్యమైన పాయింట్స్ వాటిని ఒక దగ్గర నోట్ చేసుకోవడం మంచిది. రివిజన్ అప్పుడు ఉపాయోగపడతాయి. చదివిన జవాబుని అర్థం చేసుకుని పుస్తకం మూసేసి సొంత పదాల్లో చెప్పడానికి ప్రయత్నం చేయండి. చదివింది అయ్యాక వదిలేయకుండా మొత్తం రాయాలి.రాయడం వల్ల జవాబు బాగా గుర్తు ఉంటుంది. మీరు చదివిన అంశాన్ని ఒకసారి వ్రాయవలెను, మీకు చదివిన అంశాన్ని ఇతరులకు చెప్పడం వలన బాగా గుర్తుంటుంది

భయపడద్దు–

పరీక్షలకు చదవడానికి కూర్చున్నప్పుడే డౌట్స్ బాగా వస్తాయి. టీచర్స్ ని అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలి.కొంతమంది విద్యార్థులు భయపడి అలాగే ఉండిపోతారు.ఇది సరైనది కాదు.అడగడానికి ముందుకు రారు. చివరికి నష్టపోతారు.ఏదైన సబ్జెక్ట్ లో డౌట్ వస్తే మొదట మీరు ప్రయత్నం చేయండి, చేతకాకపోతే అప్పుడు టీచర్ ని అడగండి.నిద్ర తిండి కూడా ముఖ్యం

పరీక్షల సమయంలో ఆరేడు గంటలు లు తప్పకుండా నిద్రపోవాలి, చదువుకోవాలి .పరీక్షల సమయంలో కూడా ఆరు ఏడు నిద్ర ఉండేట్టు చూసుకోవాలి.నిద్ర మేల్కొని చదివితే తీరా పరీక్షముందు ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుంది. తిండి విషయంలో కూడా తగుజాగ్రత్తలు సాధ్యమైనంతవరకు సాత్వికాహారం తీసుకొనవలెను సీజన్లో లభించే ఫ్రూట్స్ కూడా తీసుకోవలెను తీసుకోవాలి. సమయానికి తిని బాగా చదువుకోవాలి మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ వైద్యాధికారి సైకాలజిస్ట్ మరియు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్

# తప్పుల తడక స్వమిత్వ డేటా

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కేంద్రంలోని మోడీ సర్కారు 'స్వమిత్వ పథకం' పేరుతో దేశంలోని గ్రామీణ ప్రజలలో భయాలు, ఆందోళనలను కలిగిస్తున్నది. ఈ పథకం అమలు ద్వారా సేకరించిన సమాచారంలో పెద్ద ఎత్తున లోపాలు బయటపడుతున్నాయి. డేటాలో స్పష్టత లోపించింది. స్వమిత్వ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లోని భూకమతాలను మ్యాప్ చేయటానికి డ్రోన్లతో సర్వే నిర్వహిస్తారు. అయితే, ఈ ప్రక్రియ ద్వారా వెల్లడించిన సమాచారంలో ఇప్పటికీ అస్పష్టత, లోపాలు ఉన్నాయని ప్రజలు, మేధావులు చెప్తున్నారు. ఈశాన్య ఢిల్లీ జిల్లాలో స్వమిత్వ పథకం అమలులో భాగంగా పబ్లిక్ నోటీసు విడుదలైంది. డ్రోన్ సర్వే ఆధారంగా శికార్‌పూర్ మ్యాప్‌ను రూపొందించారు. గ్రామంలోని ఆస్తుల జాబితాను తయారు చేశారు. మ్యాప్, జాబితా ఖరారు కావటానికి ముందు ఏవైనా అభ్యంతరాలుంటే 15రోజుల్లో తెలియజేయాలని పేర్కొన్నది. స్వమిత్వ పథకం గురించి వినడం అక్కడ చాలా మందికి అదే మొదటిసారి కావటం గమనార్హం.

ఈ పథకం ఏమిటి?

ఈ పథకం పూర్తి పేరు సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్. సంక్షిప్తంగా స్వమిత్వగా పిలుస్తారు. 2020 ఏప్రిల్‌లో కేంద్రం దీనిని ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో సుదీర్ఘకాలంగా ఉన్న భూములు, ఆస్తులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చారు. భారత్‌లోని చాలా ప్రాంతాల్లో ప్రజలు నివాసముంటున్న ఇండ్లు, ఇతర ఆస్తులకు సంబంధించి ఓనర్‌షిప్‌పై ఎలాంటి డాక్యుమెంటరీ ప్రూఫ్ ఉండదు. దీనిని పరిష్కరించటం కోసం ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని జనావాస ప్రదేశాలలో సర్వేకు నిర్ణయించింది. దీని ద్వారా నివాసితులకు వారి ఆస్తులకు ప్రూఫ్‌లుగా.. ప్రాపర్టీ కార్డులు, ఇతర లీగల్ డాక్యుమెంట్లు అందించొచ్చని భావించింది.

ప్రక్రియ ఇలా..

డ్రోన్ సర్వే, మ్యాప్‌లను రూపొందించటం ఈ ప్రక్రియలో మొదటి భాగం. ఆ తర్వాత, మ్యాప్ డిజిటల్ కాపీలపై భూరెవెన్యూ విభాగం అధికారులు ప్రయివేటు ప్రాపర్టీపై యెల్లో రెక్టాంగిల్స్‌ను మార్క్ చేస్తారు. అలాగే, పబ్లిక్ ప్రాపర్టీగా, అంటే రోడ్లు, స్కూళ్లు, గుడులు కనిపిస్తే రెడ్ రెక్టాంగిల్స్‌ను మార్క్ చేస్తారు. ఆ తర్వాత సదరు అధికారులు..ఈ విధంగా గుర్తించిన ఆస్తులు కచ్చితమైనవేనా అని నిర్ధారించటానికి అధికారులు మ్యాప్ చేసిన గ్రామాల్లో పర్యటిస్తారు. వ్యక్తిగతంగా భూములు కలిగి ఉన్న వారికి సంబంధించిన సమాచారాన్ని వారు పొందుతారు.

ఈ డేటా ఆధారంగానే ఓనర్‌షిప్ డాక్యుమెంట్స్

ఈ విధంగా అందిన సమాచారం ఆధారంగా సదరు డిపార్ట్‌మెంట్ గ్రామవాసులకు ఓనర్‌షిప్ డాక్యుమెంట్స్ జారీ చేస్తుంది. అలాగే, దశాబ్దాల పాతకాలం నాటి ప్రభుత్వ భూరికార్డులను అప్‌డేట్ చేస్తారు. దేశవ్యాప్తంగా వివాదంలో ఉన్న భూసమస్యలను పరిష్కరించటం కూడా ఈ మ్యాపింగ్,



వెరిఫికేషన్ ప్రక్రియ ఉద్దేశం. ఈ పథకం ప్రారంభం నుంచి ప్రభుత్వం బడ్జెట్‌లో దీనికి రూ.500 కోట్లకు పైగా కేటాయించింది. ఈ ఏడాది జనవరి నాటికి దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)లలో మూడు లక్షలకు పైగా గ్రామాల్లో డ్రోన్ మ్యాపింగ్ పూర్తయింది. జనవరి 18న ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా 50వేలకు పైగా గ్రామాల్లోని ప్రజలకు 65 లక్షల ప్రాపర్టీ కార్డులను జారీ చేశారు.

దేశవ్యాప్తంగా ఆందోళనలు

ఈ పథకం అమలు విషయంలో దేశవ్యాప్తంగా పలు గ్రామాల్లోని ప్రజల నుంచి ఆందోళనలు తలెత్తుతున్నాయి. శికార్‌పూర్‌లో అక్కడి స్థానికులకు మ్యాప్, ఇతర సమాచారం అందలేదు. దీంతో వారు డాక్యుమెంట్లను పొందటం కోసం తహశీల్దార్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. అయితే, ఈ విధంగా వారికి అందిన డాక్యుమెంట్లను చూసి షాకయ్యారు. 56 శాతం ఇండ్లకు సంబంధించిన డేటా తప్పులతడకగా ఉన్నదని గుర్తించారు. ఇందులో ఓనర్ల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్‌లు, గ్రామంలో లేని వ్యక్తి పేరు మీద పలు ప్రాంతాల్లో ప్లాట్లు ఉండటం వంటి పెద్ద తప్పులే ఉన్నాయి. అలాగే, పక్కపక్కనే ఉన్న ముగ్గురు అన్నదమ్ములకు ఒకరి పేరు మీదే ముగ్గురికి ఇండ్లు కేటాయించినట్టు చూపటం, బతికి ఉన్నవారిని కూడా చనిపోయినట్టు చూపటం వంటివి సదరు డాక్యుమెంట్లలో కనిపించాయి. ''శాశ్వత రికార్డుల్లో సమాచారం ఇలాగే ఉంటే, భవిష్యత్తులో కుటుంబాల మధ్య అనేక ఘర్షణలకు తావిస్తాయి'' అని శికార్‌పూర్ నివాసి నరేంద్ర త్యాగి వాపోయాడు. ఇలాంటి సమస్యలు ఒక్క ఢిల్లీకి మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని గ్రామాల నుంచి కూడా ప్రజలు ఇదే ఆందోళనను లేవనెత్తుతున్నారు. గ్రామాలలో ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే అధికారులు ఈ పథకం అమలులో ముందుకెళ్తున్నారని నాటింగ్‌హామ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ టామ్ కోవాన్ తెలిపారు. ఈయన గత మూడేండ్లుగా స్వమిత్వపై పరిశోధన చేస్తున్నారు. డ్రోన్ సర్వే గురించి అధికారులు గ్రామస్తులకు సరైన సమాచారం కూడా ఇవ్వలేదన్న ఆరోపణలున్నాయి. శికార్‌పూర్‌లో నిర్మించబోయే మురుగుకాలువ కోసం డ్రోన్ సర్వేను నిర్వహిస్తున్నామని అధికారులు గ్రామస్తులకు చెప్పినట్టు నరేందర్ త్యాగి వివరించాడు. ఇలా ప్రజలను తప్పుదారి పట్టించే సంప్రదింపులు బాధాకరమని కోవాన్ చెప్పారు. ''ఇలాంటి తప్పులతో పథకం అమలు, విధానంపై గ్రామస్తుల్లో ఆందోళనలు నెలకొన్నాయి.

# పింక్ ట్రైలర్ చూశాక ఎంతో బాధపడ్డా: కీర్తి కుల్హారి



పింక్ సినిమాలో తాప్సీ తో కీర్తి కుల్హారి పాత్రకు కూడా సమాన ప్రాధాన్యతే ఉంటుంది. అయితే ఆ సినిమా టైమ్ లో తానెన్నో ఇబ్బందులు పడినట్టు తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి వెల్లడించింది. అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో తాప్సీ పన్ను, కీర్తి కుల్హారి ప్రధాన పాత్రల్లో నటించిన పింక్ సినిమా ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తమకు జరిగిన దారుణానికి న్యాయం కోసం పోరాడే ముగ్గురు అమ్మాయిల కథతో ఈ సినిమా రూపొందింది. అమితాబ్ బచ్చన్ ఈ సినిమాలో లాయర్ గా కనిపించాడు. పింక్ సినిమాలో తాప్సీ తో కీర్తి కుల్హారి పాత్రకు కూడా సమాన ప్రాధాన్యతే ఉంటుంది. అయితే ఆ సినిమా టైమ్ లో తానెన్నో ఇబ్బందులు పడినట్టు తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి వెల్లడించింది. సినిమా షూటింగ్, ప్రమోషన్స్ టైమ్ లో తనకు సరైన గుర్తింపు దక్కలేదని, అమితాబ్ తర్వాత పింక్ సినిమాలో మంచి ఆదరణ అందుకుంది తాప్సీ మాత్రమేనని కీర్తి చెప్పుకొచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాల్లేకుండా అందరినీ ఒకేలా ట్రీట్ చేస్తారనుకున్నానని, తాను గతంలో పని చేసిన ఏ సినిమాకూ ఇలాంటి బేధాభిప్రాయాలు చూడలేదని కానీ పింక్ సినిమా షూటింగ్ లో ఇండస్ట్రీలో సిట్యుయేషన్స్ ఎలా ఉంటాయో తెలుసుకోవడంతో పాటూ, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు కీర్తి తెలిపింది. ట్రైలర్ రిలీజయ్యాక అందులో మొత్తం కేవలం అమితాబ్, తాప్సీకు సంబంధించిన సన్నివేశాలే ఉండటం చూసి ఎంతో బాధపడ్డానని, ఆ టైమ్ లో తన బాధను అర్థం చేసుకున్న పింక్ రైటర్ సుజిత్ బాధపడకు, సినిమా అయిపోయాక నీకు రావాల్సిన గుర్తింపు నీకొస్తుందని సర్దిచెప్పారని తెలిపింది. కానీ సినిమా పూర్తయ్యాక ప్రమోషన్స్ విషయంలో కూడా మళ్లీ అదే సమస్యను ఎదుర్కొన్నట్టు కీర్తి చెప్పింది. పింక్ ప్రమోషన్స్ టైమ్ లో అందరూ తాప్సీ నే ఫోకస్ చేసేవాళ్లని, అదంతా పీఆర్ స్ట్రాటజీ అని అర్థం చేసుకోవడానికే తనకు చాలా టైమ్ పట్టిందని చెప్పిన కీర్తి, ఆ సినిమా తర్వాత నుంచి తాను కూడా పీఆర్ గేమ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలిపింది. అయితే ఏ చిత్ర పరిశ్రమలోనైనా ఎక్కువ స్టార్ డమ్ ఉన్నవారినే అందరూ గుర్తించడం అనేది కామన్. పింక్ సినిమాకు ముందు తాప్సీ కంటే కీర్తికి ఫేమ్ తక్కువ కాబట్టి అక్కడ తాప్సీ వైపు మీడియా ఫోకస్ మళ్లించింది అంతే.

# ఛత్రపతిగా మహేష్ అయితే అది సంచలనమే!


సూపర్ స్టార్ కృష్ణ బయోపిక్ చేసే అర్హత కేవలం ఆయన తనయుడు మహేష్ కి మాత్రమే ఉంది. కానీ ఆ ఛాన్స్ తీసుకోవడానికి మహేష్ ఎంత మాత్రం సిద్దంగా లేరు. సూపర్ స్టార్ కృష్ణ బయోపిక్ చేసే అర్హత కేవలం ఆయన తనయుడు మహేష్ కి మాత్రమే ఉంది. కానీ ఆ ఛాన్స్ తీసుకోవడానికి మహేష్ ఎంత మాత్రం సిద్దంగా లేరు. నాన్న జీవిత చరిత్రలో తాను నటించడం అన్నది జరగని పనిగానే చాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. నా అభిమానులకు నేను దేవుడినైతే?..నా దేవుడు నాన్న అంటూ ఎన్నో సందర్భాల్లో మనసులో భావాన్ని వ్యక్త పరిచారు మహేష్. మరి తండ్రి బయోపిక్ లో మహేష్ నటిస్తాడా? లేదా? అన్నది తర్వాత సంగతి. అది కాలం డిసైడ్ చేస్తుం ది. కానీ తండ్రి కలను మాత్రం నెరవేర్చాలని బాధ్యత మాత్రం తనయుడిపై ఉందన్నది వాస్తవం. ఛత్రపతి శివాజీ కథలో నటించాలన్నది సూపర్ స్టార్ డ్రీమ్. ఈ విషయాన్ని చాలా సందర్భాల్లో చెప్పారు. అప్పట్లో సింహాసనం హిట్ అయిన తర్వాత



ఛత్రపతి సినిమా తీయాలనుకున్నారు. కానీ ఎందుకనో అప్పట్లో సాధ్య పడలేదు. ఆ తర్వాత ఎన్నో సినిమాలు చేసారు గానీ....శివాజీ కథకు మాత్రం పూనుకోలేకపోయారు. చివరికి నెంబర్ వన్, చంద్రహాస్ లాంటి సినిమాల్లో శివాజీ గెటప్ వేసి కాస్త సంతృప్తి పడ్డారు కృష్ణ. అటుపై కృష్ణ వయసు మీద పడటంతో సినిమాల నుంచి రిటైర్ అయ్యారు. కానీ సూపర్ స్టార్ డ్రీమ్ మాత్రం ఇప్పటికీ అలాగే ఉండి పోయింది. మరి అది ఆయనకు కలగానే మిగిలిపోతుందా? తనయుడి రూపంలో తీరుతుందా? అన్నది మహేష్ చేతుల్లోనే ఉంది. ఛత్రపతి శివాజీ కథ చేయడానికి అన్ని అర్హతలు మహేష్ కి ఉన్నాయి. ఆయన చేస్తాను? అని ఎస్ అని చెప్పాలి గానీ.... స్టోరీ రాయడానికి గ్రేట్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ రంగలోకి దిగిపోతారు. ఆయన కాదంటే? కృష్ణ ఆస్థాన రైటర్లు పరుచూరి బ్రదర్స్ సిద్దంగా ఉన్నారు. ఇటీవల రిలీజ్ అయిన బాలీవుడ్ చిత్రం ఛావా రిలీజ్ అవ్వడంతోనే ఈ అంశం టాలీవుడ్ మీడియాలో చర్చకు దారి తీస్తుంది.

# డాన్ తో నేచురల్ స్టార్ డిసైడ్ అయిపోయాడా?

నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ –3'లో నటిస్తున్నాడు. ఈ సినిమాని తన సొంత నిర్మాణ సంస్థలో తానే నిర్మిస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ –3'లో నటిస్తున్నాడు. ఈ సినిమాని తన సొంత నిర్మాణ సంస్థలో తానే నిర్మిస్తున్నాడు. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశలో ఉంది. అతి త్వరలోనే షూట్ నుంచి రిలీవ్ అవుతాడు. అటుపై దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల చిత్రాన్ని పట్టాలెక్కిస్తున్నాడు. ప్యారడైజ్ టైటిల్ తో ఈ చిత్రం రూపొందనుంది. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకుని శ్రీకాంత్ నాని కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన తర్వాత యంగ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తాడు. ఇది వచ్చే ఏడాది ఉండే అవకాశం ఉంది. అయితే నాని కొత్త సినిమాల కమిట్ మెంట్



జోరు ఏమాత్రం తగ్గలేదు. తాజాగా కోలీవుడ్ డైరెక్టర్ తో ఓ సినిమాకి లాక్ అయినట్లు తెలుస్తోంది. శివకార్తికేయన్‌తో డాన్ చిత్రాన్ని తెరకెక్కించిన సిబి చక్రవర్తితో నాని ఓ సినిమాకి ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి ఇద్దరి మధ్య కొన్ని నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇప్పుడా చర్చలు ఓ కొలిక్కి రావడంతో ప్రాజెక్ట్ లాక్ అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని నిర్మించడానికి మైత్రీ మూవీ మేకర్స్ ముందుకొస్తుందని తెలుస్తోంది. ఇది భారీ బడ్జెట్ చిత్రమంటున్నారు. తెలుగుతో పాటు తమిళ్ లోనూ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారుట. దీనికి సంబంధించి నిర్మాణ సంస్థ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందంటున్నారు. దీంతో వచ్చే రెండేళ్ల పాటు కూడా నాని బిజీగానే ఉంటాడని తెలుస్తోంది. వీళ్లు కాకుండా నానికి మరికొంత మంది యువ దర్శకులు కూడా స్టోరీలు వినిపించి క్యూలో ఉన్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# స్టార్ కిడ్ ఇలా బుక్కైందేంటి?



అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ తొలి చిత్రం థియేటర్లో ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఆసక్తికరంగా ఎదురు చూస్తోంది. అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ తొలి చిత్రం థియేటర్లో ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఆసక్తికరంగా ఎదురు చూస్తోంది. నటిగా ప్రవేశించిన అమ్మడు అటుపై పూర్తి స్థాయి హీరోయిన్ గా సినిమా చేయడానికి చాలా సమయం తీసుకుంది. చివరిగా ఇబ్రహీం అలీఖాన్ కి జోడీగా చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైంది. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ చిత్రాన్ని శౌనా గౌతమ్ తెరకెక్కిస్తున్నారు. జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా పరిచయం చేసిన కరణ్ జోహార్ ఈ చిత్రాన్ని కూడా నిర్మిస్తున్నారు. అలా అక్కా–చెల్లెళ్ల జీవితంలో కరణ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఈసినిమా థియేటర్లో రిలీజ్ అవుతుందని ఖుషీ కపూర్ ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది. తొలిసారి తనని తాను బిగ్ స్క్రీన్ చూసుకోవాలని ఎంతో ఆశ పడుతుంది. అయితే ఆ ఆశ నిరాశగానే మారింది. ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ కాకుండా నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. మార్చి 1న ఓటీటీలో రిలీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో ఖుషీ కపూర్ ఆశ అడియాశ అయింది. ఖుషీ కపూర్ నటించిన ఓటీటీలోనే రిలీజ్ అయింది. ఆ సిరీస్ నే థియేటర్లో రిలీజ్ చేస్తే బాగుండేదని అప్పట్లో ఖుషీ అభిప్రాయ పడింది. కానీ మేకర్స్ నిర్ణయాన్ని కాదనే హక్కు తమకు లేదని సైలెట్ అయింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com